# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 31 అక్టోబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 08


రైతులు భూగర్భ జల శాఖను సంప్రదించి

## శాస్త్రీయంగా బోర్ వెల్ పాయింట్ ఎంపిక చేసుకోవాలి

జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్



5 లో

# గడ్డంపల్లిలో గంజాయి కింగ్

- మద్యంతో కలిపి అమ్మకాలు..
- ఓసిపి -5 బీహార్ కార్మికులే టార్గెట్
- రక్షణగా రౌడీ గ్యాంగ్, ప్రశ్నిస్తే అటాక్స్
- మామూళ్లిస్తున్నాం ఎవరొస్తారని ధీమా.

గోదావరిఖని, అక్టోబరు 30(నినాదం): రామగిరి మండలం సుందిళ్ల గ్రామపంచాయతీ గడ్డంపల్లి కేంద్రంగా గంజాయి అమ్ముతున్నరు.బెల్ట్ షాపు మాటున స్థానిక ఓసిపి -5 కి చెందిన బీహార్ కార్మికులే టార్గెట్ గా ఈ దందా సాగిస్తున్నట్లు తెలిసింది.బెల్టు షాపు నిర్వాకుని కొడుకు పట్టుమని 20 ఏళ్లు కూడా నిండని యువకులను పోగేసి అక్కడికి ఎవరూ రాకుండా ఓ రక్షణ కవచాన్ని ఏర్పాటుచేసుకున్నాడు. ఈ వ్యవహారమంతా బహిరంగమే అయినా అధికారులెవరూ అటువైపు కన్నెత్తికూడా చూడరట.దానికి గల కారణం ప్రతినెలా ఎవరి మామూళ్లు వారికి ముడుతుండటమేనని సదరు బెల్ట్ షాప్ నిర్వాహకుడు బాహాటంగానేచెబుతుండటం విశేషం.

### అడ్వాన్స్ మోడ్, క్యూఆర్ కోడ్ ....

సదరు గంజాయి కింగ్ దందాలో ఆధునిక సౌకర్యాలను కూడా కల్పిస్తున్నాడు. అర్ధరాత్రి వేళ  పేమెంట్లకు ఇబ్బంది కలగకుండా గూగుల్ పే,ఫోన్ పేలతో కూడిన క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను సైతం వెంటేసుకుని వెల్తుండటం గమనార్హం.

### ప్రశ్నిస్తే భౌతిక దాడులు....

ఇటీవల ఈ తంతు కవరేజీకి వెళ్లిన పాత్రికేయులను చుట్టుముట్టి దాడికి యత్నించినా ఇంతవరకూ పోలీసులు వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది.ఈ వ్యవహారంపై ఎన్ని ఫిర్యాధులు చేసినా ఎక్సైజ్ శాఖ అధికారులుసైతం స్పందించటంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ మినీ వైన్ షాప్ నిర్వాహకుల వెనక కొంతమంది ఖద్దర్ చొక్కాల అండదండలు సైతం ఉన్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ దందాపై దృష్టిసారించి, ఇక్కడి అసాంఘీక శక్తుల అరాచకాలకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.




ఇష్టానుసారంగా

# గురుకులాలు

**తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండానే విద్యార్థుల హాస్టల్ మార్పు.**
**ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**





చేవెళ్ల అక్టోబర్ 29 (నినాదం న్యూస్):
సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో  ఇష్టానుసారంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ లోని "టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్"లో శంకర్ పల్లి బాలికల గురుకుల పాఠశాలలో  చదువుతున్నా 5,6,7 వ తరగతి విద్యార్థులను,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సోమవారం  మధ్యాహ్నా సమయం లో విద్యార్థులను ఆజాద్ ఇంజనీరింగ్ కళాశాల లో ఉన్నా కోడింగ్ పాఠశాల (బాలురు ) లోకి తీసుకెళ్లారు. విద్యార్థులను అక్కడికి ఎందుకు తీసుకుపోతున్నారో వారికి కూడా తెలియదు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇవ్వలేదు. మంగళవారం ఓ విద్యార్థి తండ్రి పాపను కలవడానికి పాఠశాలకు వచ్చారు. మా పాప ఏది అని అడుగుతే పాఠశాల ప్రిన్సిపల్ వాట్సాప్ గ్రూప్ లో పేరెంట్స్ కి మెసేజ్ పంపించారు.అప్పటివరకు పిల్లలను వేరే పాఠశాలకు పంపించారని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియదు.

వివరాలు 3లో

## కులగణనలో తప్పులు జరిగేందుకు తావీయరాదు

-అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**కొడంగల్ నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం త్వరలో జరగబో యే కులగణన పై ఎన్యుమరేటర్స్ కి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానా యక్ పలు సూచనలు చేశారు. కొడంగల్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం కొడంగల్ మున్సిపల్ పరిధి లోని ఎన్యుమరేటర్స్ కి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కొడంగల్ మండల పరిధిలోని ఎన్యుమరేటర్స్ కి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. లింగ్యా నాయక్ మాట్లాడుతూ, కులగణన చేయడానికి ఎన్యుమరేటర్స్ గ్రామపం చాయతీ, వార్డు లలో ప్రతి ఇంటికి వెళ్ళి వివరాలు నమోదు చేయాలని సూచించారు.కుటుంబ సభ్యుల వివరాలు నమోదు రాసేటప్పుడు సాంఘిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ,కులం, వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని,తప్పులు దొర్లకుండా చూసుకోవాలనీ సూచించారు.వివరాలు సేకరించే క్రమంలో ప్రతి ఇంటికి చేరాలని, ఏఒక్క కుటుంబాన్ని మరిచిపోరాదనీ సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత,గ్రామ పంచాయతీ సిబ్బంది, బిఎల్ ఓ లు, మున్సిపల్ అధికారులు,వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను

## ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

కలెక్టర్ సత్య ప్రసాద్

2లో

## కార్తీక మాసం.. ముస్తాబైన ఆలయాలు



**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** వెంకటాపురం డివిజన్లోని కానాజీ గూడమెయిన్ రోడ్‌లో వెలిసిన మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడలో కార్తీక మాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. శుభ బుధవారం స్వామివారికి 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. శనివారం నుండి ఒకటి 12 24 ఆదివారం వరకు కార్తీక మాస ఉత్సవాలు జరుగుతాయని ప్రతి సోమవారం శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య అర్చిత గురు పరంపరాగత మహాసభ శివలింగానికి ఏకాదశ రుద్రాభిషేకం రుద్ర హోమం మహా పూర్ణాహుతి గురువుచే నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ పూజలో పాల్గొన్న వారికి నవగ్రహ దోషాల నివారణ విద్యా వివాహ కీర్తి ఆయురారోగ్య ఐశ్వర్య సౌభాగ్య మనశ్శాంతి కలుగుతుందని తెలిపారు.

## స్ట్రీట్ లైట్ అధికారులతో కార్పొరేటర్ సమావేశం



**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్ట్రీట్ లైట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తమ డివిజన్లో విద్యుత్ దీపాలు అక్కడక్కడ వెలుగుడం లేదని వెంకటేశ్వర పార్కులో ఐమ్యాక్స్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అవసరం ఉన్న చోట కాలనీవాసులతో కలిసి సహకరించాలని అధికారులను కోరారు. ముఖ్యంగా స్ట్రీట్ లైట్ గత 15 రోజులుగా వెలుతూనే ఉన్నాయని అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఈ కార్యక్రమంలో డిఈ రఘుపతి రెడ్డి, ప్రసాద్, రమేష్ ,శ్రీకాంత్ పాల్గొన్నారు, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, రమేష్, మహేష్, పాల్గొన్నారు.

## కుల గణనను పక్కాగా నిర్వహించాలి
### జడ్పీ సీఈవో విద్యాలత



**భీమదేవరపల్లి అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ రైతు వేదికలో సర్వే నిర్వహణలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి సీఈవో విద్యాలత ముఖ్య అతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. జడ్పీ సీఈవో మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతు న్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు (జనాభా గణనను తీసుకోవడానికి నియమించబడిన వ్యక్తి) శిక్షణ అందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కుటుంబ సర్వేను చేపట్టాలని అధికా రులకు సూచించారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కులాల వారీగా సర్వేలో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ సర్వే ను మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంపీవో, ఎంపీఎస్ఓ పర్యవేక్షిస్తారన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమ రేటర్‌ను నియమించినట్లు తెలిపారు. ఆరుగురు ఎన్యూమరే టర్లకు ఒక సూపర్వైజర్‌ను నియమించినట్లు తెలిపారు. కుటుంబ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని, ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, ఎంపీఎస్ఓ రాజ్ కుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలి: డిసి శ్రీనివాస్‌రెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కుల సర్వేకు ఎన్యుమరేటర్లకు మార్గదర్శకాలు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ముఖ్యఉద్దేశం రాష్ట్రంలోని షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల తరగతులు, ఇతర బలహీన వర్గాల సంక్షేమం కొరకు, సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి ఎంతో దోహదపడుతుందని తగిన ప్రణాళికలు తయారు చేయుట వాటిని అమలు చేయుట కోసమేనని డిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం 60రోజులలో పూర్తిచేయడం కోసం ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.మొదట ఇంటింటికిపోయి వారి వివ రాలను తెలుసుకోవాలని తదనంతరం ఆధార్ కార్డు,కులం సర్టిఫికెట్స్, సర్వేకోసం కావలసిన వివరాలను తెలిపే పత్రాలను వెరిఫై చేయాలని, ప్రతి ఇంటికి మాత్రం వెళ్లాలని పూర్తి బాధ్యత సూపర్వైజర్ల మీద ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి, ఏఎం హెచ్ఓ రజని,ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డిఈ ప్రశాంత్, సూపరిండెంట్ స్వామి, నారాయణ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి





### కలెక్టర్ సత్య ప్రసాద్

**మల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** జిల్లాలో నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులందరూ ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై అంగన్వాడీ, ఆశ వర్కర్, పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ యజమాని ఇంట్లో వారి వివరాలు పక్కాగా నమోదు చేయాలని, గ్రామా ల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క ఆఫీసర్ 150 నుండి 200 వరకు ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరించాలని సర్వే అయిన ప్రతి ఇంటికి ఖచ్చితంగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. నవంబర్ 1 తేదీ ఉదయం నుండి ప్రతి ఒక్కరు గ్రౌండ్ లెవెల్లో సర్వేని ప్రారంభించాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ దరఖాస్తు పత్రంలో 56 ప్రశ్నలతో కూడిన పత్రం ఉంటుందని, కావున దీనికి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇచ్చిన బుక్లెట్ ఆధారంగా కోడ్ పద్ధతిలో కుటుంబ నిర్ధారణ వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. సీరియల్ నెంబర్ ఆధారితంగా గ్రామంలోని వార్డును, ఏరియాను ఎంపిక చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయం లో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడు తుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే నివేదికను జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, తహసిల్దార్ వీర్ సింగ్, ఎంపీడీవో జగదీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో హత్యచేసిన భర్త

**మల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్) :** భార్యపై అనుమానంతో హత్యచేసిన భర్త ఈ ఘటన మల్లాపూర్ మండలం లోని వేంపల్లి గ్రామంలో చోటు చేసుకొంది. మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వేంపల్లి గ్రామానికి చెందిన వెలుమల రమేష్ 9 సంవత్సరాల క్రితం అల్లిపూర్ గ్రామానికి చెందిన సునీతతో వివాహం జరిగింది. వారికి ఒక కూతురు, కొడుకు అన్నారు. రమేష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళుతూ ఉంటాడు. రమేష్ సుమారు నెలరోజుల క్రితం దుబాయ్ నుంచి తిరిగొచ్చాడు. తన భార్య సునీతను ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో తరచూ తిట్టడం కొట్టడం చేస్తూ ఉండేవాడు. అదే అనుమానం తీరకపోవడంతో బుధవారం ఉదయం రమేష్ తన భార్యను ముక్కుపై, ఎడమ కన్నుపై



గాయం చేయగా తీవ్ర రక్తస్రావం కాగా.. ఆమె గొంతు నులిమి హత్య చేశాడని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. సునీత తండ్రి మందుల గంగరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రావు, కోరుట్ల సిఐ సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ పరిశీలించారు.

## పటాకుల దుకాణాల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి : డిసి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** పటాకుల దుకాణాలలో ఫైర్ సేఫ్టీ సిలిండర్ ఏర్పాటు చేసుకోవాలని డిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అల్వాల్‌లో బాణాసంచా దుకాణాలను అల్వా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ వెంకన్నతో కలిసి తనిఖీలు నిర్వహించి దుకాణాల యజమానుదారులకు పలు సూచనలు తెలిపారు. తప్పనిసరిగా ఫైర్ సిలిండర్ ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ శాఖ అధికారుల అను మతి పొందాలని యజమానులకు సూచించారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్, మహేందర్, పాల్గొన్నారు



## ఇష్టానుసారంగా
# గురుకులాలు

విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా వేరే గురుకులాలకు పంపించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురుకుల పాఠశాలలో బాలురుతో కలిసి బాలికలను ఉంచడం సరైన విధానం కాదని, ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఒకే కాంపౌండ్ వాల్ ఉన్న రెండు భవనాల్లో ఒక భవనంలో బాలురు మరో భవనంలో బాలికలను ఎలా చదువునేర్పిస్తారని, విద్యార్థులు వాష్రూమ్స్ కూడా బాయ్స్ కి గర్ల్స్ కి పక్కపక్కనే ఉన్నాయఅని, ఏదైనా జారిగితే ఎవరు బాధ్యులు ఎవరని మండిపడ్డారు. విద్యార్థులను శంకర్పల్లి బాలికల పాఠశాల హాస్టల్ లోనే ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా



మొయినాబాద్ లోని శంకర్పల్లి బాలికల గురుకుల పాఠశాలలో కొన్ని సబ్జెక్టులను బోధించడానికి టీచర్స్ లేకపోవడంతో వారిని బాలుర గురుకుల హాస్టల్ పాఠశాలలోకి తీసుకెళ్లినట్టుగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారంగా మారిన గురుకుల విద్యావ్యవస్థ విషయం తెలుసుకున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) నాయకులు పంబలి ప్రభాస్, రఘురాం అక్కడికి చేరుకొని పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు నాణ్యమైన, శాస్త్రీయ విద్యా కోసం గురుకుల పాఠశాలలో చదువుకుందామనుకుంటే ఆ చదువు కూడా పిల్లలకు అందకుండా భయాందోళనలకు గురి చేస్తూ చదువులకు దూరం చేసే విధంగా ఇస్తానుసారంగా గురుకులాల వ్యవస్థ మారిందని అన్నారు. విద్యార్థుల ఇష్టం మేరక శంకర్పల్లి గురుకుల బాలికల హాస్టల్ లోనే ఉంచాలని అన్నారు. బలవంతంగా విద్యార్థులను హాస్టల్ మార్పు చేస్తే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.

## ఏఆర్ హెచ్‌సి నిరంజన్‌ను ఘనంగా సన్మానించిన అదనపు ఎస్పీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 30: (నినాదం న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు విభాగంలో పనిచేస్తున్న బి.నిరంజన్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు ఎస్పీ ఎండి రియాజ్ బి.నిరంజన్ కు ఘనంగా సత్కరించి, పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ లో 40 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ సేవలు,అనుభవాలు పోలీస్ శాఖ కు ఎంతో అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. విధి నిర్వహణలో పదవీ విరమణ పొందిన గానీ ఎప్పుడైనా పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుందని తెలిపారు, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ త్వరగా అందేలా చేయాలని డిపిఓ స్టాప్ కు సూచించారు. నీకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా




మమ్మల్ని సంప్రదించాలని నిరంజన్‌కు వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, పోలీసు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు, ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

### జనాభా దామాషా ప్రకారం
## కులగణన జరగాలి
### ప్రజాసంఘాల నాయకులు




**కొడంగల్ నినాదం:** భారత్ ముక్తి మోర్చా బహుజన క్రాంతి మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్‌ను కొడంగల్ లో విజయవంతం చేశారు. విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ కూడలిలో ప్రజా సంఘాల నాయకులు సూర్య నాయక్, అడ్వొకేట్ వెంకటయ్య, కూర వెంకటయ్య బుస్స చంద్రయ్య లు మాట్లాడుతూ, ఈ దేశంలో అత్యధిక జనాభా ఉన్న ఓబీసీలకు దేశవ్యాప్తంగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా రిజర్వేషన్ కల్పించాలని, విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సమానమైన వాటా అందించాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పులులు కుక్కలు చివరికి హిజ్రాల యొక్క గణాంకాలు చేపడుతున్నారు కానీ బీసీల కులగణన చేపట్టడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఈడబ్ల్యూఎస్ వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించడం చాలా దుర్మార్గమని, ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మహిళలకు కూడా సమాన రిజర్వేషన్ అనేది లేకపోవడం చాలా బాధాకరం వాపోయారు. ఇప్పటికైనా జనాభా కులగణన చేపడుతున్న, ప్రభుత్వం, కులగణన ఎవరి జనాభా ఎంతనో వారికంత రిజర్వేషన్ కల్పించే విధంగా చేయాలని లేని పక్షంలో ఎస్సీ ఎస్టీ బీసీలంతా ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దించుతామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి తాలూకా నాయకులు బాలరాజు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్ సంతోష్ నాయక్ రజక రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్ హనుమంతు వెంకటప్ప నర్సింలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కష్టంతో కాకుండా ఇష్టంతో
## పనిచేస్తే విజయం తథ్యం

**సభ్యత్వ నమోదులో రాజు పనితీరు అద్భుతం**

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్**



**జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం న్యూస్) :**ప్రతి కార్యకర్త నాయకుడు కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తే విజయం తథ్యమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు పార్టీ కోసం చేసిన సేవలు అద్భుతం అని వారు కొనియాడారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పార్టీ అధిష్టానం పిలుపుమేరకు కష్టపడి కాకుండా ఇష్టపడి పట్టణంలోని ప్రతి బూత్ లో 200 కు పైగా సభ్యత్వాలు పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారు అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొదటి నుండి రాజు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారని అలాంటి వారికి పార్టీలో సముచిత స్థానం తప్పకుండా దక్కుతుందని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిజెపిలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి బిజెపి కార్యకర్తకు నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### హుస్నాబాద్ ఎరుకల ప్రజా సమితి
## అధ్యక్షుడిగా అంగిడి కుమార్



**భీమదేవరపల్లి అక్టోబర్ 30(నినాదం న్యూస్):** తెలంగాణ ఎరుకల ప్రజాసమితి హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అంగిడి కుమార్ నియమితులయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఎరుకల ప్రజాసమితి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేంసారపు తిరుపతి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అంగిడి కుమార్ మాట్లాడుతూ ఎరుకల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఎరుకల ప్రజాసమితి ఉపాధ్యక్షుడు ఉందాడి అంజయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తిరుపతి సంపత్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు లోకిని పోచయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**మృతిచెందిన చిన్నారి కుటుంబానికి బిఎస్పి నాయకుల పరామర్శ**



**భీమదేవరపల్లి అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో గత 4 రోజుల క్రితం గడిపే సంపత్ స్వర్ణ దంపతుల కూతురు అస్మిక నీటి సంపులో పడి మృతిచెందింది. బుధవారం వారి కుటుంబాన్ని బిఎస్పి పార్టీ పక్షాన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మనో ధైర్యం ఉండాలని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన దళిత, బలహీన వర్గాల ప్రజలకు కనీస అవసరాలు తీర్చడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, సరైన సౌకర్యాలు ఆ కుటుంబానికి అంది ఉంటే ఈ పాప మరణించేది కాదని ఇప్పటికైనా ప్రభుత్వాలు పేదలకు కనీస అవసరాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల నాయకులతో
## అదనపు కలెక్టర్ సమావేశం




**కొడంగల్ నినాదం:** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోగల అన్న రాజకీయ పార్టీల నాయకులతో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారిగా, వార్డుల వారిగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, తొలగింపు, నూతన ఓటర్ల నమోదు వంటి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఓటు నమోదు ప్రక్రియ ప్రధానమైనదనీ,18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించడంలో రాజకీయ పార్టీల నాయకులు బిఎల్ ఓలకు సహకరించాలని కోరారు. ఓటరు నమోదులో బాధ్యాతాయుతంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అనిత లతో పాటు రాజకీయ నాయకులు వెంకటయ్య, బషీర్, గుల్షన్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 100 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు

**-ఘనంగా నిర్వహించాలని జిల్లా పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు**



**చేవెళ్ల అక్టోబర్ 30 (నినాదం న్యూస్):-** భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు.
బుధవారం చేవెళ్ల పట్టణంలో వివిధ మండల కార్యదర్శిల సమావేశాన్ని సీనియర్ నాయకులు రామస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో 1925 సంవత్సరంలో సిపిఐ ఏర్పడిన కాలంలో రాజరిక వ్యవస్థలు బ్రిటిష్ పాలకుల అకృత్యాలు దుర్మార్గాలు కొనసాగుతున్న కాలంలోనే సిపిఐ వాటికి వ్యతిరేకంగా పోరాడి ప్రజలను దేశాన్ని కాపాడిన చరిత్ర సిపిఐ పార్టీలని ఆయన కొనియాడారు. 2024 డిసెంబర్ 25 నాటికి పూర్తి చేసుకోనుందని, ఈ సందర్భంగా వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాపితంగా అన్ని మండల కేంద్రాలలో సభలు సమావేశాల ద్వారా సిపిఐ విశిష్టతను మరింత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి పి సుధీర్ కే శ్రీనివాస్ నక్కలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపనీ రద్దుకు మద్దతివ్వండి

**సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావును కలిసిన ఫార్మా బాధితులు**


**రైతుల పక్షాన నిలవాలని వినతి**



**కొడంగల్ నినాదం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువస్తున్న ఫార్మా కంపనీ ఏర్పాటును కొడంగల్ ప్రాంత రైతులు, వ్యతిరేకిస్తూ ఇప్పటికే ధర్నాలు, నిరసనలు, వంట ఆందోళనలు చేశారు. ఇటీవల దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పై తిరుగు బాటు కూడా చేశారు. అయినా ప్రభుత్వం తనపని తాను చేసుకుంటూ పోతుందనీ, ప్రాంత రైతుల మాటలు పెడచెవిన పెడుతుందనీ, ఫార్మా కంపెనీ ఏర్పాటును తిరస్కరిస్తున్న రైతులకు అండగా నిలవాలని దుద్యాల, లగచర్ల, రోటిబండా తాండ, పులిచర్ల తాండ, హకీంపేట గ్రామాల రైతులు బుధవారం సిపిఐ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతుల పక్షాన నిలవాలని కోరారు. ఫార్మా కంపనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 1375ఎకరాల భూమిని రైతుల నుండి బలవంతంగా గుంజుకుంటుందనీ, బలవంతపు భూసేకరణ సరికాదని,భూతల్లిని నమ్ముకుని జీవిస్తున్న మాకు భూమి లేకుండా చేస్తుందనీ,తమకు ఉన్న కొద్దిపాటి భూములు లేకపోతే తాము బ్రతకలేమనీ, ప్రాణాలైన అర్పిస్తామనీ, భూములు మాత్రం వదులుకోమనీ, తమకు అండగా ఉండాలనీ, ఫార్మా కంపనీ రద్దుపై ముఖ్యమంత్రి తో చర్చలు జరపి ఫార్మా రద్దుకు కృషిచేయాలని ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు తో చర్చించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు,కేశవులు, సురేష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న విశ్వనాథ స్వామి దేవాలయం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (నినాదం న్యూస్) :**నవంబర్ 2 నుండి కార్తీకమాసం మొదలవుతుండడం తో పలు దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. సూర్యాపేట పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం కార్తిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు వలివీటి వీరభద్ర శర్మ మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు.



## రైతులు భూగర్భ జల శాఖను సంప్రదించి

# శాస్త్రీయంగా బోర్ వెల్ పాయింట్ ఎంపిక చేసుకోవాలి

## జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 నినాదం న్యూస్:** భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణపై దృష్టి సారించాలనిజిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిడబ్ల్యూ రవి శంకర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేనందున, వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎస్. నాగబ్రహ్మ చారి మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భ సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు ద్వారా విద్యార్థులను అలోచింప చేసి వారికీ బహుమతులు అతిధుల ద్వారా అందచేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.
భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు మ్యాజిక్ షో ద్వారా వివరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జాలశాఖ హైడ్రో జియోలాజిస్ట్ వజీయుద్దిన్, డాక్టర్ కె. భాగ్య, జియోఫిసిస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం, దత్తత్రేయ, కేశవపల్లి, వికారాబాద్ ఎఫ్పిఓ డైరెక్టర్ లు అంజయ్య, వాళ్య, సీడ్ స్వచ్ఛంద సిబ్బంది రవికుమార్, అమరేశ్వర చారి, మేజీషియన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ

**శ్రీ అరుణ్ గురుస్వామి ఆశీస్సులతో, ఆగం పాండు గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.**

**హాజరైన స్వాములు, అధికారులు, ఆత్మీయులు, అభిమానులు, నేతలు.**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శివాలయం వద్ద శ్రీ అరుణ్ గురు స్వామి ఆశీస్సులతో కార్పొరేటర్ ఆగం పాండు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప మాల ధారణ స్వాములకు ప్రత్యేక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆగం పాండు గురు స్వామి సోదరుడు కార్పొరేటర్ ఆగము రాజు ముదిరాజ్ మరో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప మాల ధారణ స్వాములతో కలిసి శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్న ప్రసాదాలను ఆగం పాండు



గురుస్వామి, ఆగం రాజు ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కాసాని వీరేష్ లు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదాలు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆగం పాండు గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ స్వాములకు బాచుపల్లి శివాలయ ఆవరణములో అక్టోబర్ 30 బుధవారం నుండి డిసెంబర్ 12 వరకు నిరంతరాయంగా ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. మాల ధారణ స్వాములు ఎన్ని వందల మంది హాజరైనా తాను ఏర్పాటు చేసే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములకు కావలసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు అనంతరం అల్పాహారము, అన్న ప్రసాద వితరణ వంటివి హాజరైన ప్రతి ఒక్కరికి అందిస్తామనిఈ సందర్భంగా ఆగం పాండు గురుస్వామి వివరించారు. ఈ అవకాశమును సమీపంలోని అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆగం పాండు ముదిరాజ్ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు అభిమానులు సహచర నేతలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజ నిర్వహించి అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బహిరంగ లేఖ

- కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలి
- ఎమ్మెల్యే భ్రమలో ఉండి మాట్లాడుతున్నారు
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్

**జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం న్యూస్)** హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, ప్రభుత్వం పై, పోలీసు అధికారుల పై చేసినటువంటి ఆరోపణలకు సంబంధించి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్ పాడి కౌశిక్ రెడ్డి పై బహిరంగ లేక విడుదల చేశారు. ఈ సందర్భంగా సందమల్ల నరేష్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, మతి భ్రమించి భ్రమలో ఉండి మాట్లాడుతున్నారని, ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోవాలని హితువు పలికారు. ఇటీవల కౌశిక్ రెడ్డి హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, రాష్ట్ర ప్రభుత్వం పై, పోలీసు అధికారుల పై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని తెలుపుతూ పాడి కౌశిక్ రెడ్డికి బహిరంగ లేఖ ద్వారా కొన్ని ప్రశ్నలు సంధించారు. హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ పెట్టి ఏవైతే ఆరోప ణలు చేస్తున్నారో ఆ ఆరోపణల గురించి భహిరంగ లేఖ ద్వారా మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగదలుచుకున్నాం ఈ ప్రశ్నలన్నింటికీ మీరు సమాధానం ఇవ్వాలి లేదంటే మీరు చేసిన ఆరోపణలన్ని అబద్దాలే అని అన్నారు. 25 రోజుల క్రితం నీ కారులో పోలీసులు డ్రగ్స్ పెట్టి ట్రాప్ చేశారు అనేది నిజమే అయితే 25 రోజుల క్రితమే నువ్వు ఎందుకు మీడియా సమావేశం పెట్టలేదు అని ప్రశ్నించారు. ఇద్దరు డి.ఎస్.పి లు, ఐదుగురు సి.ఐ లు పదిమంది ఎస్.ఐ లు వంద మంది కానిస్టేబుల్ లు నీ కారులో డ్రగ్స్ పెట్టి నిన్ను జైలుకు పంపించాలని చూస్తున్నారని నువ్వు చెప్పే దానిలో వాస్తవం ఎంత ఉన్నదో నిరూపించాలి. నీ కారు లో డ్రగ్స్ పెట్టారని చెప్పేది నువ్వే, నీ కారు లో డ్రగ్స్



పెట్టాలని ప్రయత్నం చేశారని చెప్పేది నువ్వే. ఇందులో ఏది నిజం, ఏది అబద్ధం అనేది నీకైనా క్లారిటీ ఉందా కౌశిక్ రెడ్డి అని ఆయన అన్నారు. 25 రోజుల క్రితం ఈ సంఘటన జరిగితే, జరిగింది నిజమే అయితే దానికి సంబంధించిన వీడియోలు ఫోటోలు ఎందుకు బయట పెట్టలేదు.? రాజ్ పాకాల (గెస్ట్ హౌస్) ఇంట్లో జరిగేది రేవ్ పార్టీ కాకుంటే గోడదూకి రాజ్ పాకాల ఎందుకు పారిపోయాడో నువ్వు సమాధానం చెప్పాలి.? పోలీస్ అధికారులు నీ కారులో డ్రగ్స్ పెడుతుంటే మీడియా మిత్రులకు నువ్వు సమాచారం ఎందుకు ఇవ్వలేదు.? నువ్వు డ్రగ్స్ వ్యాపారం చేస్తుంది నిజం కాబట్టే గుమ్మడికాయ దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు ఎప్పుడైనా పోలీసులకు దొరుకుతాననే భయంతో అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రెస్ మీట్ లకే పరిమితం అయిన నువ్వు ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తుంది నిజం కాదా.? అని ప్రశ్నిస్తూ ఈ ప్రశ్నలన్నింటికీ కౌశిక్ రెడ్డి సమాధానం చెప్పాలని బహిరంగ లేఖ ద్వారా సవాల్ విసిరారు.

# ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం న్యూస్ )** ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గురువారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ ఆనంద దీపావళి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. హిందూ సంస్కృతిలో



దీపావళి విజయానికి ప్రతీకగా ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని, మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. సంకల్పం, చైతన్యంతో ముందుకు సాగేందుకు దీపావళి పండుగ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. బాణసంచా కాల్చేటప్పుడు ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. హిందువులు జరుపుకునే పండుగల్లో అతి ముఖ్యమైన పండుగ దీపావళి అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు.

### సింగల్ విండోలు బలోపేతమైతేనే

# రైతులకు మేలు

**నుస్తులాపూర్ బంక్ పున ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం న్యూస్ ):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు సింగిల్ విండోలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడు రైతులకు మరింత మేలు జరుగుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు



డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ నుంచి రిటైల్ అవుట్ లెట్ ను ఆయన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సింగిల్ విండోల అభివృద్ధిలో సంఘ సభ్యులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ బంక్ విజయవంతంగా నడిస్తే సింగిలో విండో ఆర్థికంగా బలోపేతం అవుతుందని, తద్వారా సంఘ సభ్యులైన రైతులు ప్రయోజనం పొందగలుగుతారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వాహనదారులు, ట్రాక్టర్ల యజమానులు,సంఘ సభ్యులు ఈ బంక్ ఇంధనం వాడాలని ఆయన కోరారు. సంఘ భవన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతానని, స్థల సేకరణ, భవన నిర్మాణానికి కృష, చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, చిరంజీవి, బండారి రమేశ్,ఆశిక్ పాషాతోపాటు సింగిల్ విండో అధికారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# మద్దతు ఇవ్వండి...

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునమనేనికి,నరేందర్ రెడ్డి వినతి**



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం న్యూస్):** రానున్న పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న తనకు సిపిఐ పార్టీతో పాటు దాని అనుబంధ సంఘాలైన ఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ , ఏఐటీయూసీ సంఘాల మద్దతు కోరుతూ, బుధవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావును కలిసి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 34 ఏళ్లుగా రాష్ట్రంలో ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పి వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించినాని .శాసన మండలికి పోటీ చేయబోతున్న తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో మద్దతు తెలిపారని వినతి పత్రంలో కోరారు.. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి , మర్రి వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

# రెండు స్మార్ట్ ఫోన్ల రికవరీ

**బాధితులకు అప్పగించిన సీఐ వెంకటేశ్వరావు,ఎస్సై రాజ్ కుమార్**





**పినపాక, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** చోరీకి గురైన స్మార్ట్ ఫోన్లను పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్ బాధితులకు బుధవారం అప్పగించారు. పోలీసులు మొబైల్ ఫోన్ లను ట్రేసింగ్ ద్వారా చోరీకి గురైన ఫోన్ లను పట్టుకున్నారు. ఈ విషయంపై బాధితులు పినపాక మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కొత్తగా వచ్చిన సీఈఐఆర్ అప్లికేషన్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్) ద్వారా ట్రేసింగ్ చేసి రికవరీ చేశారు. బాధితులు పత్రికా విలేకర్ కొంపెల్లి నగేష్ , మరో వ్యక్తికి సీఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ రాజ్ కుమార్ లు మొబైల్ ఫోన్ లను అందజేశారు. కేంద్ర టెలికాం మంత్రుత్వ శాఖ ప్రవేశపెట్టిన కొత్త సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన సెల్ ఫోన్ లను ట్రేసింగ్ చేసి గుర్తించవచ్చని తెలిపారు. భాదితులు సిఈఐఆర్ లో రిజిస్ట్రేషన్ చేస్తే పోయిన సెల్ ఫోన్ లు తప్పకుండా దొరుకుతాయని ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరావు తెలియజేశారు.

# విద్యుత్ చార్జీలు ఉపసంహారణతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**ఈఆర్‌సికి ధన్యవాదములు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్**



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాగా ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించడం జరిగిందని, మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు.

పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా రాష్ట్ర ఈఆర్సీ నీ కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్ సి ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకొని ప్రజల పైన భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పది అన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సికి కూడా బిఆర్ఎస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగిలి సాగర్, దిండిగాల మహేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిత్, బిఆర్ఎస్వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పార్టీ డివిజన్ ఇంచార్జిలు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత



**చౌటుప్పల్,అక్టోబరు 30(నినాదంన్యూస్):** అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హనుమాన్ జంక్షన్ విజయవాడ నుండి హైదరాబాద్‌కు అక్రమంగా పశువులను తరలిస్తుండగా పంతంగి టోల్‌ప్లాజా పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ అన్వర్ ,గాలిబ్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 2న బీసీ కమిషన్ సభ్యులు రాక

### కలెక్టర్ దివాకర టి.ఎస్.



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** స్థానిక సంస్థల రిజర్వేషన్ల కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం రానున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి పాల్గొననున్నట్లు తెలిపారు. నవంబర్ 2న ఉదయం 10 నుంచి ఉమ్మడి వరంగల్, హన్మకొండ, ములుగు, భూపాలపల్లి మహబూబాబాద్, జనగామ జిల్లాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తారని వివరించారు. ములుగు జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించినటువం టి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను, తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ బృందానికి సమర్పించాలని కలెక్టర్ కోరారు.

## శాసనమండలి ప్రభుత్వ చీఫ్ మహేందర్ రెడ్డిని కలిసిన కొలను గోపాల్ రెడ్డి.



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్, శాసన మండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డి ని సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,నాగరాజ్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో దీపావళి సంబరాలు




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్) :** పివిఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలలో మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఆర్ నాయక్ నగర్ " సత్యవాణి విద్యానికేతన్, అపురూప కాలనీలోని టి విఆర్ మోడల్ హై స్కూల్ విద్యాసంస్థలలో బుధవారం దీపావళి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నరక చతుర్దశి ప్రాముఖ్యతను, శ్రీకృష్ణుడు సత్యభామ నరకాసురుడి వేషధారణలో" నరకా సుర వధ" పౌరాణిక భాషా శైలిలో నృత్య నాటిక ప్రదర్శించి అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా చిన్నారులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించారు. అనంతరం టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సూర రవిచంద్ర రెడ్డి, విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి

### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల అక్టోబర్30 (నినాదం న్యూస్):** పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేవెళ్ల నియోజవర్గంలోని వివిధ మండలాలలోని 97 మంది లబ్ధిదారులకు 39 లక్షల 47 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు అత్యవస రసమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా ఉపయోగపడుతుందని పేద ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యాగా గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు సీనియర్ నాయకులు మార్పల్లి కృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి గుండాల రాములు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జూడ్స్ పాఠశాలలో దీపావళి వేడుకలు

### పండుగ విశిష్టతలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి: ప్రిన్సిపల్ ఉషారాణి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30** నినాదం న్యూస్: పండగల విశిష్టత ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అన్నారు. బుధవారం నాడు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నాడు పాఠశాలకు సెలవు దినం కాబట్టి నేటి దినాన దీపావళి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు దీపాల ముగ్గులు వేయించి దీపావళి విశిష్టతను వివరించారు. దీపావళి పర్వదిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సెండ్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి. ఈ సందర్భంగా దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. దీపావళి అంటే వెలుగు అని, జీవితాల్లో వెలుగు నింపుకొని పదిమందికి పంచాలని, దీపావళి అంటే దీపాలు వెలిగించే పండుగ అని, మన మనసులోని చీకటిని పాలద్రోలి వెలుగులను నింపే పండుగ దీపావళిని, ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని, మీ చదివే మీకు గౌరవాన్ని ఇస్తుందని, మీ తల్లిదండ్రులకు కూడా గౌరవం పెంచుతుందని, మీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మీరు చదివిన పాఠశాలకు మీరు పుట్టిన గ్రామానికి మీ ప్రాంతానికి సమాజంలో గౌరవాన్ని పెంపొందిస్తుందని అది కేవలం మీ చదువు వలన మీరు సాధించిన విజయాల వలన మాత్రమేనని ఆమె అన్నారు. విద్యార్థి దశ నుండి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఆలోచన దృఢ నిశ్చయంతో ఉండాలనిఅన్నారు. తోటి విద్యార్థులను ప్రేమించాలని, అందరూ కలిసి మెలిసి ఆనందంగా ఉండటమే నిజమైన దీపావళి అని ఉషారాణి అన్నారు. ఇంత మంచి పాఠశాలలో మీరందరూ చదువుకోవడం మీ అదృష్టమని మీరందరూ ఉన్నతశ్రేణి విద్యావంతులు కావాలని ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆకాంక్ష అని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులందరికీ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని అన్నారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు వేసిన ముగ్గులు చూపరులను ఆకర్షించుకున్నాయి. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన దియా కాంపిటీషన్లో ఆయా తరగతుల విద్యార్థులు అందరూ పాల్గొని విద్యార్థుల విజ్ఞానానికి తోచిన విధంగా దీపాల ముగ్గులు వేసి దియా కాంపిటీషన్ ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాఠశాల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల స్వార్ధానికి అధికారులు బలి..

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (నినాదం న్యూస్)** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి అధికార పార్టీ రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల ఒత్తిడి వల్ల అధికారులు పనిచేస్తే నేడు అధికారులు జైలు పాలవడం అమానుష మని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ నేడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యక్రాంతం అయిందని దీనికి సహకరించని అధికారులను బెదిరించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అధికారులు, జర్నలిస్టులపై దాడులు చేస్తే నాటి ప్రభుత్వ హయాంలో తూతుమంత్రంగా చర్యలు తీసుకోవడం వల్లనే అధికారులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధులు ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల మాటలు వినడం వల్ల మొన్న బాచుపల్ల ఏం ఆర్ ఓ,నిజాంపేట్ మునిసిపల్ కమిషనర్ నేడు తాజాగా సబ్ రిజిస్ట్రార్ జైలు పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు అన్యాక్రాంతం చేయడానికి అసలు సూత్రదారులు ఎవరు అనే విషయాన్ని అరెస్టు ఐన అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వానికి, న్యాయస్థానానికి చెప్పకపోతే నిజాయితీ గల అధికారులు ఎప్పటికి అవినీతి అధికారులుగా మాయని మచ్చను అంటగట్టుకుంటారని చేశారు. సమాజంలో అధికారులు స్వేచ్ఛగా తమ బాధ్యతలు నిర్వహించాలంటే అసలు సూత్రదారుల పేర్లు చెప్పాలని సూచించారు. ఈ ప్రభుత్వంలో కూడా అనేక చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెపితే ఏదైనా జరుగుతుంది,అధికారి వింటారు అనే బావన ప్రజల్లో ఏర్పడిందని అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే వాళ్లకు కూడా ఏదో ఒక రోజు జైలు పాలయే ప్రమాదం ఉన్నదన్నారు. పోలీస్ అధికారులకు, ఇంటలిజెన్స్ వ్యవస్థకు ఇక్కడ జరిగిన కబ్జా బాగోతలు అన్ని తెలుసు కాబట్టి గత ప్రభుత్వంలో జరిగిన కబ్జా బాగోతల పై ఉన్నతాధికారులకు మరోసారి రిపోర్ట్ ఇచ్చి కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని రక్షించి పేద ప్రజలకు ఉపయోగపడేలా చెయ్యాలని సూచించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాల పై సీబీఐ తో విచారణ చేపట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోరుతామని అన్నారు.ప్రభుత్వాలు మారినా విధానాలు మారకపోతే మొత్తం పౌర సమాజానికే ప్రమాదం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించకుండా అసలు భూసమస్యను పరిష్కరించాలని దీని పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావుతో కలిసి సీఎం కు వివరించడానికి ప్రయత్నం చేస్తామని ఉమామహేష్ ప్రకటనలో వివరించారు .

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసినత్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు

**చౌటుప్పల్,అక్టోబరు 30(నినాదంన్యూస్):** త్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని బాధితులు కేంద్ర హెూం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్‌ను బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంత భూనిర్వాసిత రైతులు ప్లాట్ ఓనర్లు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. నార్త్ సైడ్ త్రిపుల్ ఆర్ అల్కెన్మెంట్‌ని ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకి పరిమితం చేశారని, దీనివలన చౌటుప్పల్ , భువనగిరి ,గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నవని, 40 కిలోమీటర్లకు అల్కెన్మెంట్ మార్చితే మున్సిపాలిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. మున్సిపాలిటీలోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు, హెచ్‌ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా 20వెలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం ఎకరాకు 20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండి ప్లాట్లలో గజానికి 5-6 వేలు వరకే ఇస్తామంటున్నారని, గతంలో తమ భూములను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం, విద్యుత్ స్తంభాల కోసం



మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పుడు త్రిపుల ఆర్ వలన ఉన్న కాస్త భూమి కోల్పోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు.సౌత్ సైడు త్రిబుల్ ఆర్ అల్కెన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అల్కెన్మెంట్ ని కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లుకి మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి ఇప్పించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దీనిపైన విచారణ జరిపి రైతులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ బిజెపి ఆన్‌చార్జి గంగిడి మనోహర్ రెడ్డి,భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి పెద్దేటి బుచ్చిరెడ్డి , బిజెపి మండల నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, చింతల సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాల శ్రీశ్కెలం యాదవ్,జాల జంగయ్య యాదవ్, జాల వెంకటేష్ యాదవ్ జాల నరసింహ గుండె బోయిన గాలయ్య,వేణు యాదవ్, భోగయ్య, ప్రకాష్ రెడ్డి ,జోసెఫ్, కార్తీక్ ,కనకరాజు ,యాదయ్య పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**జగిత్యాల, అక్టోబర్ 30 (నినాదం న్యూస్):** మల్యాల మండల పరిధిలోని వరద కాలువ సమీపంలోని ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. వ్యక్తి రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న మల్యాల పిఎస్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురీ కి తరలించారు.

### జువాలజి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**గరిడేపల్లి అక్టోబర్ 30(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో అవర్లీ బేస్ ప్రాతిపదికన పనిచేసేందుకు జువాలజి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జంపాల ప్రసన్న కుమారి తెలిపారు. బిఈడీ, ఎంఎస్సీ (జంతు శాస్త్రం) పూర్తి చేసిన వాళ్లు అర్హులన్నారు. అర్హులైన అధ్యాపకులు ఆదర్శ పాఠశాల%ు% జూనియర్ కళాశాలలో ఆసక్తి గల అభ్యర్థులు 6 నవంబర్ 2024 రోజున తమ సర్టిఫికెట్ సమర్పించి,డెమో క్లాసులకు హాజరు కావాలన్నారు.

# ఎమ్మెల్యేపై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి గుర్తింపు

## రూ.20 లక్షల డిమాండ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు లుక్ అవుట్ సర్క్యులర్ జారీ.

### కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మేడిపల్లి సత్యం కు గత సెప్టెంబర్ నెలలో 28వ తేదీన మధ్యాహ్నం రాత్రి సమయాల్లో అతనికి తెలియని నెంబర్ ం447886696497 నుండి వాట్సాప్ ద్వారా ఫోన్ కాల్ వచ్చిందని, అందులో నిందితుడు కాల్ లో మాట్లాడుతూ, తనకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని లేనియెడల తనను రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి తన గౌరవానికి భంగం కలిగే చర్యలకు పాల్పడతానని తన ఇద్దరు పిల్లలను అనాథలు అయ్యేలా చేస్తానని బెదిరింపులకు గురిచేసినట్లు బాధితుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 339/2024 , భారతీయ న్యాయ సంహింత పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు పై విచారణ జరిపిన పోలీసులు నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవాని నగర్ కి చెందిన యాస అఖిలేష్ రెడ్డి (33) అని, ఇతడు ప్రస్తుతం లండన్ లో ఉన్నాడని, అక్కడినుండి బెదిరింపులకు పాల్పడ్డాడని తేలిందని సదరు నిందితుడిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ద్వారా లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు.

# త్రినిటిలో ముందస్తుగా దీపావళి వేడుకలు



**చౌటుప్పల్,అక్టోబరు 30(నినాదంన్యూస్):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ స్కూల్లో బుధవారం ముందస్తుగా దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో ముగ్గులు వేశారు. దీపాలు వెలిగించి ఆటపాటలతో సందడి చేశారు. అలాగే ఉపాధ్యాయులు చిన్నపిల్లలతో గ్రీన్ క్రాకర్స్ , చిచ్చుబుడ్లు కాల్చి సందడి చేశారు. స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ అని అభివర్ణించారు. పిల్లలకు దీపావళి పండుగ గురించి వివరించారు. అలాగే పర్యావరణానికి హాని కలిగించకుండా దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు ,కిడ్స్ జోన్ ఉపాధ్యాయులు లోవ కుమారి ,సుమలత ,స్వరూప ,భార్గవి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

# సిపిఎం మండల కార్యదర్శిగా శీలం అశోక్



**జమ్మికుంట, అక్టోబర్ 30 (నినాదం న్యూస్)** )భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శిగా మోత్కుల గూడెం గ్రామానికి చెందిన శీలం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బాశిర సంపత్ రావు, జక్కుల రమేష్, యాదవ్, రావుల ఓదెలు, దండిగారి సతీష్, ఇద్దూరి కిషోర్, గడ్డం శోభన్, బైరం సమ్మయ్య, కన్నం సదానందం, చల్ల కుమార్, క్రాంతి, రామస్వామి, జి రాజకుమారి, ద్యాసరి మొగిలిలతో పాటు మరో ఇద్దరిని కో ఆప్షన్ సభ్యులుగా మహాసభలో ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ ప్రతినిధులకు, నాయకులకు విప్లవ జేజేలు తెలియజేశారు. రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించుకుంటామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహాసభలో పలు తీర్మానాలు చేశారు.

# బాధ్యతలు స్వీకరించిన ఆర్డిఓ



**చేవెళ్ల అక్టోబర్ 30 (నినాదం న్యూస్ ):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజన్ అధికారి (ఆర్డిఓ) గా కె చంద్రకళ, బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ ఆర్డిఓ విధులు నిర్వర్తించి బదిలీపై, సికింద్రాబాద్ ప్రత్యేక అధికారిగా ఎస్టేట్ ఆఫీసర్ జిఏడీ అధికారి కె చెంద్రకళ బదిలీపై చేవెళ్ల ఆర్డీవోగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య, మొయినాబాద్ ఎమ్మార్వో గౌతం కుమార్, షాబాద్ ఎమ్మార్వో అన్వర్, శంకర్పల్లి ఎంఆర్ఓ సురేందర్, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, ఆర్ఐ పవన్ కుమార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల మేలు కోరే నాయకుడు లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్,అక్టోబర్30(నినాదం న్యూస్):** అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా నాయకుడిగా ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ధర్మపురి నియోజక వర్గంలో సోషల్ మీడియాలో సొంత పార్టీ కార్యకర్తలే అసహనం వ్యక్తం చేస్తున్నారనే వార్తలను ఖండిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ పార్టీని నమ్ముకున్న వారి బాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని,స్వంత ప్రయోజనాల కోసం అపార్థం చేసుకుని అసందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను తప్పు పట్టడం తగదని అన్నారు.పార్టీ పట్ల విధేయత చూపెట్టాలని,ధిక్కార ధోరణి తో వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రతిపక్షాలు చవకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశం లో నాయకులు మెరుగు మురళి, బందెల ఉదయ్,గోళ్ళ తిరుపతి,గుండాటి సందీప్ రెడ్డి,రవి,మెరుగు నరేష్,వెంకటేష్ రమేష్,ప్రవీణ్,అజయ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## శాతావాహన వీసీని కలసిన

# ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్, అక్టోబర్ 30(నినాదం న్యూస్ )** ఇటీవల నూతనంగా నియమితులైన శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ని ఈరోజు ప్రసన్న హరికృష్ణ వారి మిత్రులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా విశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలల ప్రస్తుత పరిస్థితి గురించి, విద్యార్థుల సమస్యలు, వారి భవిష్యత్తు కోసం గుణాత్మక విద్య గురించి చర్చించారు,ఇట్టి సందర్భంలో విద్యార్థుల భవిష్యత్తు మార్గదర్శనానికి,కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలను అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రసన్న హరికృష్ణ తెలిపారు.